




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 269

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 5 మార్చి 2024


## అభివృద్ధిలో రాష్ట్ర సర్కార్ కు పూర్తి సహకారం అందిస్తాం

● రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోదీ








**హైదరాబాద్,కలంకౌంటర్ :** తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సర్కార్ అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సోమవారం ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వర్చువల్ విధానంలో రూ.56 వేల కోట్ల ప్రాజెక్టులకు పీఎం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. "రాష్ట్రాభివృద్ధికి , తెలంగాణ ప్రభుత్వంకు, సీఎం రేవంత్ రెడ్డి కి సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పారు. తెలంగాణలో గడిచిన పదేళ్లలో వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించామన్నారు. ఎన్‌టీపీసీ రెండో యూనిట్ ప్రారంభించామని చెప్పారు. దీంతో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని వెల్లడించారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని రాకను 4 కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్టు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. కానీ 1600 మెగావాట్లకు పరిమితిమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు, మూసీ నది అభివృద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళి సై, ఎంపీ సోయం బాపు రావు, ఎమ్మెల్యే పాయం శంకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ లో చేరికలు



**గుంటూరు,కలంకౌంటర్ :** ఏపీలో ఎన్నికల వేళ అభివృద్ధి మంత్రం వైపు పలు పార్టీ నేతలు ఆకర్షితులవుతున్నారు. గత కొన్నాళ్లుగా ప్రతిపక్షాలకు షాక్ తగిలేలా వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి కేడర్ మొదలు మాజీ మంత్రులు, కీలక నేతల దాకా అధికార పార్టీ కండువా కప్పుకుంటున్నారు. ఈక్రమంలో తాజాగా ఆళ్లగడ్డ బీజేపీ ఇంఛార్జి భూమా కిషోర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాల యానికి వచ్చిన ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కిషోర్ రెడ్డితో పాటు భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ నేతలు సైతం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని), వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో ఏపీసీసీ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ జెట్టి గురునాథరావు, జంగారెడ్డిగూడెం మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## వాలంటీర్ కుటుంబానికి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మంత్రి తానేటి వనిత





**నల్లజర్ల,కలంకౌంటర్ :** కుటుంబంలో వ్యక్తిని కోల్పోయి పుట్టెడు బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు బాసటగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత బాధిత కుటుంబానికి అందజేశారు. సోమవారం నల్లజర్ల మండల నల్లజర్లలో అల్లాడి రామకృష్ణ కళ్యాణ మండపంలో మండలంలోని సుభద్రపాలెం కి చెందిన జుమ్మల పావని కుమారి 5 లక్షల రూపాయల చెక్కును అందుకున్నారు. ఆమె భర్త బిరుదుగడ్డ కృష్ణ (35) ఇటీవల గుండెపోటుతో చనిపోయారు. వీరికి ఏడాది, మూడేళ్ల వయసు గల ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేదలకు నేనున్నానంటూ ముఖ్యమంత్రి సహాయ నిధి అభయహస్తం అందిస్తూ వారికి కొండంత అండగా జగనన్న ప్రభుత్వం నిలుస్తోందన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి, పిల్లల భవిష్యత్ కు ఎప్పుడూ అండగా నిలుస్తానని ఆమె భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, హోంమంత్రి తానేటి వనితల అందించిన సాయం ఎప్పటికీ మరిచిపోలేమని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాశాంతి పార్టీలో చేరిన బాబు మోహన్

● కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఏ పాల్ ● రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ నుంచి పోటీ చేస్తారు ● ఇటీవలే బీజేపీకి రాజీనామా చేసిన బాబు మోహన్



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ ప్రజాశాంతి పార్టీలో చేరారు. ఆ పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సమక్షంలో సోమవారం ఆయన ఆ పార్టీ కండువాను కప్పుకున్నారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన వరంగల్ నుంచి ప్రజాశాంతి పార్టీ తరపున పోటీ చేయనున్నారు. ఈ మేరకు కేఏ పాల్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయ ఆరంగేట్రం చేసిన బాబు మోహన్ చంద్రబాబు కేబినెట్లో మంత్రిగా పని చేశారు. 2014లో టీడీపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరి ఆందోల్ నుంచి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. కొన్ని రోజుల క్రితం బీజేపీకి రాజీనామా చేశారు. సోమవారం ఆయన ప్రజాశాంతి పార్టీలో చేరారు.

## బీసీల సమగ్రాభివృద్దే లక్ష్యం

● 'జయహో బీసీ' సదస్సు ● బీసీ డిక్లరేషన్ మంగళవారం విడుదల ● సదస్సుకు హాజరుకానున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్





**విజయవాడ, కలంకౌంటర్ :** జనాభాలో సగానికి పైగా ఉండే వెనుకబడిన తరగతుల వారి సమగ్రాభివృద్ధికి నేటి తరుణంలో చేపట్టవలసిన చర్యలతో తెదేపా-జనసేన కూటమి మంగళవారం 'బీసీ డిక్లరేషన్' విడుదల చేయనున్నది. దీనికోసం 'జయహో బీసీ' సదస్సును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, టీడీపీ బీసీ సాధికార కమిటి ఛైర్మన్ కొల్లు రవీంద్రతో పాటు రెండు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు, కార్యకర్తలు సదస్సులో పాల్గొంటారు. నేడు విడుదల చేయనున్న 'బీసీ డిక్లరేషన్' కు సంబంధించిన వివిధ అంశాలను చర్చించేందుకు సోమవారంనాడు తెదేపా కేంద్ర కార్యాలయంలో యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. దాదాపు 3 గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో తెదేపా నాయకులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, దువ్వారపు రామారావు, పంచుమర్తి అనురాధ, కాల్వ శ్రీనివాసులు, బీద రవిచంద్రయాదవ్, వీరంకి గురుమూర్తి, జనసేన నాయకులు పోతిన మహేష్, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఇతర నాయకులు, వివిధ బీసీ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**బీసీలు తెదేపాకు వెన్నెముక ..** తెదేపా ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి బలమైన మద్దతుదారులుగా నిలబడ్డారని, వారి ఉన్నతి కోసం తెదేపా ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టాయని, నేటి తరుణంలో బీసీల సమగ్రాభివృద్ధి కోసం చేపట్టాల్సిన నిర్దిష్ట విధానాలు, చర్యలతో ఒక సమగ్ర బీసీ డిక్లరేషన్ ను మంగళవారం చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ లు విడుదల చేస్తారని పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విస్తృత చర్చల ఆధారంగా ఈ డిక్లరేషన్ ను రూపొందిస్తామని ఆయన అన్నారు. నేడు జరగనున్న 'జయహో బీసీ' సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**బీసీలకు న్యాయం జరగాలి..** సమాజంలో బీసీల స్థానం, నేటి తరుణంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి యనమల రామకృష్ణుడు సుదీర్ఘంగా వివరించారు. భారత రాజ్యాంగ లక్ష్యాలలో ఒకటైన 'సామాజిక న్యాయం' ఇంకా పూర్తిస్థాయిలో

## ఖమ్మం, మహబూబాబాద్ నేతలతో కేసీఆర్ భేటీ




**హైదరాబాద్,కలంకౌంటర్ :** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు దృష్టి సారించారు. ఈ క్రమంలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. నిన్న కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గాలకు చెందిన నేతలతో సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. అలాగే అభ్యర్థుల ఎంపికపై నేతలతో అభిప్రాయాలను సైతం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో సోమవారం ఖమ్మం, మహబూబాబాద్ నేతలతో బీఆర్ఎస్ అధినేత భేటీ అయ్యారు. తెలంగాణ భవన్‌లో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన నేతలతో సమావేశమైన కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి రెండు పార్లమెంట్ నియోజక వర్గాలకు చెందిన నేతలతో పాటు కీలక నేతలు హాజరయ్యారు.

## అల్పాహారం పంపిణీ



**జగ్గయ్యపేట,కలంకౌంటర్ :** పట్టణ పరిధిలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నగర ప్రముఖులు, ట్రస్ట్ అడ్వైజర్ ఓరుగంటి వెంకటేశ్వరావు ద్రవ్య సహాయంతో పులిహార ప్యాకెట్లను ఫార్మసిస్ట్ ఎన్ వాసు నాయక్ కు అందజేశారు.. అడగగానే సహకరించిన ఓ వి ఆర్ కు కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి కృతజ్ఞతలు తెలియజేశారు. పల్స్ పోలియో కార్యక్రమానికి భవిష్యత్తులో కూడా తన సహకారాన్ని అందజేయనున్నట్లు ఓవిఆర్ తెలిపారు.

## వైద్యాధికారులను సన్మానించిన గ్రామస్తులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** పెదకళ్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మార్చి 8వ తారీఖున మహాశివరాత్రి సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కో ఆర్డినేషన్ మీటింగ్ నందు పెదకళ్లేపల్లి గ్రామంలో మెరుగైన వైద్య సేవలు అందించినందుకు గాను మండల అధికారులు, గ్రామపెద్దల సమక్షంలో వైద్యాధికారులు డా. కే.హారిక, డా. ఎన్.శ్రీరామ్ సాయి లను గ్రామస్తులు సన్మానించారు . ఈ కార్యక్రమంలో మోపిదేవి ఎస్ఐ సత్యనారాయణ, చల్లపల్లి సిఐ సిహెచ్ నాగప్రసాద్ సర్పంచ్ అర్జ సంధ్యారాణి, ఎంపీటీసీ సభ్యులు కడవకల్లు సీతారామాంజనేయులు, మండల తహసిల్దార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో ఎంపీ కేశినేని నాని, స్వామిదాసు







**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు నియోజకవర్గం, ఏ. కొండూరు మండలం, రామచంద్రపురం గ్రామంలో గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో నియోజకవర్గ సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాస్ తోలి కలిసి పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, లిఎంపీ . కేశినేని శ్రీనివాస్(నాని). ఎంపీ కేశినేని నాని గ్రామ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం కోసం 20 లక్షలు విలువ చేసే స్థలాన్ని గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామ సచివాలయం కోసం ఇచ్చిన దాతలు - గ్రామ చరిత్రలో నిలిచిపోతారు 3 వేల జనాభా ఉన్న రామచంద్రపురం ఒక్క గ్రామానికే సుమారు 23 కోట్ల సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి ది. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మంచి వ్యక్తులు స్వామిదాస్, సుధారాణిల మీద బురద చల్లుతూ, అసత్య ప్రచారాలు చేయిస్తున్నాడు. అమరావతి ఉద్యమం ముసుగులో చేసే అరాచకాలని చూసి, అప్పుడే చంద్రబాబుకు ఇతని పద్ధతి కరెక్ట్ కాదని చెప్పాను. తెలుగుదేశం పార్టీ వాళ్ళని ఇబ్బంది పెడుతూ, తరువాత వర్తకులు, వ్యాపారులను, తిరువూరు ప్రజానీకాన్ని ఇబ్బంది పెట్టబోతున్నాడు

# బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వారికి అందాల్సివుందని, నేటి టెక్నాలజీ యుగంలో ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడే బీసీలు పలు సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వీటికి తగు పరిష్కారాలు చూపించాలని ఆయన అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం రాజకీయ సాధికారత, అధికారంలో భాగస్వామ్యం, ఆర్థిక పరిపుష్టి వీలైనంత త్వరలో తగు స్థాయిలో కల్పించాలని రామకృష్ణుడు అన్నారు. దేశంలో అమలులో ఉన్న ఆర్థిక విధానాలతో అసమానతలు పెరుగుతున్నాయని, దీనివలన బీసీలు ఎక్కువగా నష్టపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న ఈ అసమానతల నేపథ్యంలో బీసీల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి వక్కాణించారు. వెనుకబడిన తరగతులవారి ఆర్థిక స్థితిగతులను ప్రాధాన్యతా క్రమంలో వీలైనంత త్వరలో మెరుగుపరచాలని, అప్పుడే వారు రాజకీయాల్లో మరింత క్రియాశీలకం కాగలరని రామకృష్ణుడు తెలిపారు. టెక్నాలజి విస్తరణతో సాంప్రదాయ చేతివృత్తులవారు ఉపాధి కోల్పోతున్నారని, దీనికి తగు పరిష్కార మార్గాలు కనుగొనాలని ఆయన సూచించారు.

**వివరణాత్మక బీసీ డిక్లరేషన్..** పలు కులాలతో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులవారి సమగ్ర ప్రగతి కోసం దారులు చూపే 'బీసీ డిక్లరేషన్' సుదీర్ఘంగా ఉండవచ్చని రామకృష్ణుడు తెలిపారు. వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కోసం రానున్న ఎన్నికల తరువాత ఏర్పడనున్న తెదేపా-జనసేన కూటమి చేపట్టే సమగ్ర చర్యల వివరాలు అందులో ఉంటాయని ఆయన తెలిపారు.

**బీసీ కులగణన అత్యవసరం..** 1931లో బ్రిటీష్ పాలకులు దేశంలో మొదటి జనగణనను చేపట్టినా, స్వాతంత్ర్యానంతరం బీసీల కులగణన కోసం పలు డిమాండ్లు వచ్చినా కొన్ని కారణాలతో అది జరగలేదని, ఇప్పుడు జరగాల్సిన తరుణం వచ్చిందని, ఈ అంశానికి తెదేపా ప్రాధాన్యత ఇస్తుందని రామకృష్ణుడు అన్నారు.

**బీసీలకు జగన్ రెడ్డి మోసం..** వైసీపీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో బీసీలు అన్ని విధాలుగా నష్టపోయారంటూ, బీసీ రిజర్వేషన్ల పట్ల జగన్ రెడ్డి వైఖరిని రామకృష్ణుడు ఎత్తిచూపారు. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ ను 24 శాతం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 34 శాతానికి పెంచగా, దాన్ని జగన్ రెడ్డి 24 శాతానికి కుదించి బీసీల రాజకీయ సాధికారతకు తూట్లు పొడిచారని రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు అన్న నియమాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా సవరించేందుకు జగన్ రెడ్డి ఎట్టి చర్యలు చేపట్టలేదని ఎత్తిచూపారు.

**డిక్లరేషన్ అంశాలు..** రేపు విడుదల కానున్న బీసీ డిక్లరేషన్ లో కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చేపట్టాల్సిన అంశాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ స్థాయి-ంలో అమలు చేయాల్సిన నిర్ణయాలు, వివిధ బీసీ కులాలవారీగా అందించాల్సిన మద్దతుకు సంబంధించిన వివరాలుంటాయని తెదేపా బీసీ సాధికారత కమిటి ఛైర్మన్ కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలో బీసీలు ఎదుర్కుంటన్న సమ-స్యలు, కులాలవారీగా ప్రజల ఆశలు, ఆకాంక్షలకు సంబంధించి విస్తృత చర్చ జరిగింది. వీటి ఆధారంగా రూపొందించబడి మంగళవారం నాడు విడుదల కానున్న 'బీసీ డిక్లరేషన్' రాష్ట్రంలో వెనుకబడిన తరగతులవారి సమగ్ర వికాసం దిశలో కొత్త అధ్యాయానికి తెరతీస్తుందని సదస్సులో పాల్గొన్న నేతలు విశ్వాసం వెలిబుచ్చారు.

## రామాయపట్నం పోర్ట్ పరిధి లోని సాలిపేట ఎస్సీ కాలనీకి 2013 చట్టం ఆధారంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలి. సిఐటియు డిమాండ్



**గుడ్లూరు, కలంకౌంటర్ :** గుడ్లూరు మండలం సాలిపేట ఎస్టి కాలనీ నిర్వాసితులకు 2013 చట్టం ఆధారంగా నష్టపరిహారం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు గిరిజన కాలనీ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగాజనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో గిరిజనులు తమ యొక్క సమస్యలను వివరించారు. మాకు ఇప్పటివరకు ఎలాంటి ప్యాకేజీ రాలేదని, మాకు ఏ విషయాలు తెలియదని అధికారులు చెప్పింది వినటమే మా పని అని అన్నారు. నాకు కనీసం కుల సర్టిఫికెట్ తీసుకోవడానికి కూడా అధికారుల చుట్టూ పదేపదే తిరగాల్సి వస్తుందని ఆవేదన గిరిజనుల వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూపోర్టు, నిర్మాణంలో భాగంగా రైల్వే లైన్ ఏర్పాటుకు మీ ఇళ్లను కాళీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాళీ చేయటానికి ముందుగానే నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీలు చెల్లించే చెల్లించిన తర్వాత నిర్మాణం చేపట్టాలని కానీ అధికారులు అలా కాకుండా ముందు నిర్మాణం ఆ తర్వాత నష్టపరిహారం చెల్లింపు అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని దీనివలన నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనికి కర్లపాలెం గ్రామస్తుల సమస్య ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు. సాలి పేట ఎస్టీ కాలనీ గిరిజనులకు వెంటనే రావాల్సిన ప్యాకేజీని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. . ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చే వూరు స్వామి, చెందేటి మస్తాన్ రావు, బాపట్ల కాలేషా, కిషోర్ బాబు, దాసరి వెంకటేష్, పోకూరి శ్రీను, రావూరి శేషయ్య మానికల చెంచమ్మ, ఇంద్రగంటి కల్పన మంజుల కళ్యాణి బేబీ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞం

● కన్నుల పండగగా సీతారాముల కళ్యాణం





**ఒంగోలు, కలంకౌంటర్ :** దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన రామావతారం రావణాసురుడి వధతో జగత్ విఖ్యాతిగాంచిందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసములు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. గత పది రోజులుగా ఒంగోలు మండలం వలివేటివారిపాలెంలోని శ్రీకోదండ రామస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వాల్మీకి సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞం రావణాసురుడి వధతో ముగిసింది. ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పొన్నూరు వేంకట శ్రీనివాసులు గత పది రోజులుగా రామాయణం లోని బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కిందకాండ, సుందరకాండ, యుద్ధకాండలోని ప్రముఖమైన ఘట్టాలను వివరించారు. వాల్మీకి రామాయణం పారాయణం, శ్రవణం పుణ్యఫలమని అన్నారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట జరిగిన అనంతరం మొట్టమొదటిగా సంపూర్ణ రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. రావణాసురుడిధ ఘట్టం పూర్తి అయిన వెంటనే మహిళా భక్తులు కోదండరామస్వామికి హారతులు పట్టి, జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ స్వామి నామాన్ని పలికారు. ముగింపు సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని, శ్రీరామ యజ్ఞాన్ని నిర్వాహకులు నల్లమోతు బాలగంగాధర్, ఇందుమతి దంపతులు, ప్రవచకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, పద్మావతి దంపతులు జరిపించారు. అర్చక స్వామి నారాయణం కళ్యాణ్ చక్రవర్తి, నారాయణం వేణుగోపాల్, కృష్ణ కిరీటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం నిర్వాహకులు పదిరోజులు సంపూర్ణ రామాయణ ప్రవచనం చేసిన పొన్నూరు వేంకట శ్రీనివాసులుని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయికుమార్, పొత్తూరి బదరి కృష్ణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాసవి నగర్ లో ఇంటింటికి ఇంటూరు సౌజన్య ప్రచారం

● శాంతి భద్రతలపై అపోహలు వద్దు... సౌజన్య







**కందుకూరు, కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు శంఖారావం కార్యక్రమంలో భాగంగా, నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని వాసవి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనగా వాసవి నగర్ మహిళలు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీయేనని సౌజన్య అన్నారు. శాంతిభద్రతలపై అపోహల వద్దని ఆమె అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రకరకాల చట్టాలు, పన్నుల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టిందని తెలిపారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు, ఊరూరా అభివృద్ధి కార్యక్రమాలు అమలు కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు పోటీ చేస్తారని, ఆయనకు మద్దతు ఇవ్వాలని సౌజన్య కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డు మహిళా నాయకులు, పట్టణ మహిళా కమిటీ నాయకులు,కొత్తూరు వెంకట సుధాకర్, కోటా కిషోర్, పోకూరి వెంకటేశ్వర్లు, దర్శి ఉమామహేశ్వరరావు, ముచ్చెర్ల ఉమామహేశ్వరరావు, పబ్బిశెట్టి రాజా, కంకణాల వెంకటేశ్వర్లు, మురారి శెట్టి సుధీర్, మురారి శెట్టి బాలాజీ, మోదడుగు శ్రీను, వేముల సుధాకర్, మురారిశెట్టి చిన్నికృష్ణ బొమ్మిశెట్టి శ్రీనివాసులు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## ఓటమి తేలిపోవడంతో జగన్ దుర్మార్గపు చర్యలు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి,కలంకౌంటర్ :** ఓటమి ఖాయమని తేలిపోవడంతో ముఖ్యమంత్రి జగన్ ముసుగు తీసేసి ఫ్యాక్షనిస్టు పోకడలతో బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ జగన్ నియంత పోకడలకు తట్టుకోలేక ఇటీవల నెల్లూరు జిల్లాలోని సీనియర్ నేతలంతా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. అయితే దాన్ని జీర్ణించుకోలేని సైకో జగన్ టీడీపీ నేతలఇళ్లపై పోలీసులను ఉసిగొల్పారని మండిపడ్డారు. మాజీ మంత్రి నారాయణ అనుచరులైన విజేతారెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, ఫైనాన్షియర్ గురుబ్రహ్మం ఇళ్లపైకి పోలీసులను పంపి భయానక వాతావరణం సృష్టించారన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం మామూలే : మాజీ మంత్రి కొడాలి నాని



**విజయవాడ,కలంకౌంటర్ :** ఏపీ సెక్రటేరియట్ ను జగన్ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు, ఆ పార్టీ నేతలు విమర్శలపై మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని మండిపడ్డారు. సచివాలయాన్ని తాకట్టు పెట్టారని చంద్రబాబు గగ్గోలు పెడుతున్నారని, ప్రజలకు అవసరమైనప్పుడు ప్రభుత్వ ఆస్తులను బ్యాంకులకు తాకట్టు పెడ్డడం సాధారణ విషయమేనని చెప్పారు. సచివాలయం అనేది కేవలం పదెకరాల ఆస్తి మాత్రమేనని,. ఈ ఆస్తులు మాత్రమే తాకట్టు పెట్టాలనే విషయం రాజ్యాంగంలో ప్రత్యేకంగా రాశారా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఒక చిల్లర నాయకుడదని, ఆయన చేసేదే సంసారం అని చెప్పుకుంటాడని విమర్శించారు. రాష్ట్ర అప్పులు రూ. 4 లక్షల కోట్లు ఉంటే అందులో చంద్రబాబు చేసినవి రూ. 2.50 లక్షల కోట్లు అని అన్నారు.

## పవన్ కల్యాణ్ అందుకే తాను పోటీ చేసే స్థానం ప్రకటించడంలేదు : మంత్రి ఆదిమూలపు సురేశ్



**గుంటూరు,కలంకౌంటర్ :** టీడీపీ-జనసేన పొత్తుపై ఏపీ మంత్రి ఆదిమూలపు సురేశ్ స్పందించారు. పవన్ కల్యాణ్ 2014 నుంచి రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారని, ఆయన ధైర్యం చివరికి 24 సీట్లలో పోటీ చేసేందుకు మాత్రమే సరిపోయిందని ఎద్దేవా చేశారు. ఆ 24 సీట్లలో పవన్ కల్యాణ్ ఎక్కడ్నించి పోటీ చేస్తున్నాడో చెప్పమనండి. ఆయన ఎక్కడ్నించి పోటీ చేస్తాడో ఇంతవరకు డిసైడ్ కాలేదని అన్నారు. పవన్ ఎక్కడ్నించి పోటీ చేస్తారో ప్రకటిస్తే జగన్ అక్కడ ఒక బలమైన అభ్యర్థిని నిలబెట్టి ఆయన సంగతి తేలుస్తాడని భయం అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. ఆ భయంతోనే తాను పోటీ చేసే స్థానాన్ని పవన్ కల్యాణ్ చివరి వరకు పెండింగ్ లో ఉంచుతున్నారని మంత్రి ఆదిమూలపు సురేశ్ విమర్శించారు. ఎక్కడ పోటీ చేసినా పవన్ కు చట్టసభలో అడుగుపెట్టే తలరాత ఉందో లేదో జనసైనికులు తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు ఎవరూ కూడా టీడీపీ-జనసేన పొత్తును అంగీకరించడంలేదని స్పష్టం చేశారు. ఈ పొత్తు అస్తమించే సూర్యుడు తప్ప, ఉదయించే సూర్యుడు కాదని అన్నారు. పొత్తు వల్ల ఓట్ల బదిలీ జరుగుతుందని భావిస్తున్నారని, 1 ప్లస్ 1 కలిస్తే 2 అవుతుందని అనుకుంటున్నారని, కానీ ఇక్కడ 1 మైనస్ 1 అని మంత్రి ఆదిమూలపు సురేశ్ వ్యాఖ్యానించారు.



నంద్యాల జిల్లా మహిళా విభాగం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగిన యాగంటి పుణ్యక్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్న దృశ్యం

-నంద్యాల,కలంకౌంటర్ :



# సీమలో సభ పెట్టిన జగన్ ఇరిగేషన్ గురించి నోరెత్తలేదు

## ప్రజల ఇళ్లలో సంపద సృష్టి నా లక్ష్యం








**పెనుకొండ,కలంకౌంటర్ :** రాయలసీమలో సిద్ధం సభ పెట్టిన జగన్ ఇరిగేషన్ సీమలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఎందుకు నోరెత్తలేదు? సీమ రాతను మార్చేది నీళ్లు..పెట్టుబడులు..విద్య..ఉద్యోగాలే అని భావించి తాను పని చేశానని గుర్తు చేశా. స్కాం పైనే స్కాంకు పక్కా ఉదాహరణ లేపాక్షి నాలెడ్జ్ హబ్. రూ.10 వేల కోట్ల విలువ చేసే భూముల్ని 500 వందల కోట్లకే దోచేసేందుకు ప్రయత్నించాడు' అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. శ్రీసత్యజిల్లా, పెనుగొండ నియోజకవర్గంలో కియా కార్ల పరిశ్రమ సమీపంలో ఏర్పాటు చేసిన రా...కదలిరా సభలో ప్రసంగించారు. 'ఓ వైపు ముండుటెండ...మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లా వాసుల్లో కసి. రాబోయే ఎన్నికల్లో సైకో రెడ్డితో తాడో పేడో తేల్చుకుందామనే పౌరుషం మీలో కనపడుతోంది. రాష్ట్రాన్ని కాపాడుకోడానికి ప్రతిఒక్కరూ జెండా పట్టుకోవాలి. స్వార్థం కోసమో..అధికారం కోసమో కాదు...రాష్ట్రాన్ని కాపాడేందుకు మనం కొదమసింహాల్లా ముందుకు రావాలి. 40 ఏళ్లుగా సభలు, సమావేశాలు ఎన్నో నిర్వహిస్తున్నాను కానీ మీ ఉత్సాహం చూస్తుంటే నాకు సంతోషంగా ఉంది. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకోను ఇంటికి పంపే సమయం ఆసన్నమైంది.

**సీమకు నీళ్లిస్తే సిరులు పండుతాయి..** బాదుడు లేని సంక్షేమం , కోతలు లేని సంక్షేమం కోసం, మహిళా రక్షణ కోసం రా కదిలిరా అని పిలుపునిచ్చాను. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తూగా ఓడించిండి. నాకు ఉమ్మడి అనంతపురం అత్యంత ఇష్టమైన జిల్లా. భారతదేశంలోనే తక్కువ వర్షపాతం కురిసే జిల్లా ఇది. 47 లక్షల ఎకరాల భూమి ఈ జిల్లాలో ఉన్నా....సాగు అయ్యేది అతి తక్కువ. అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, సిరులు పండించే జిల్లా చేయాలని కంకణం కట్టుకున్నా. నేను రూ.64 వేల కోట్ల పెట్టుబడులతో ప్రాజెక్టులు పూర్తిచేశాను. నీరు ఇస్తేనే సీమ సిరులు కురుస్తుందని నేను ఎంతో తపించా. జీడిపల్లి, భైరవాని తిప్ప, వెల్లపల్లి, గుంతకల్ బ్రాంచ్ కెనాల్, మడకశిర బ్రాంచ్ కెనాల్ వంటి ప్రాజెక్టులు పూర్తిచేశాను రాయలసీమతో పోటీపడే ప్రాంతం దేశంలోనే ఎక్కడా లేదు. నీళ్లు తెస్తే పెట్టుబడులు వస్తాయి. 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిచేసి కియా మోటార్స్ తెచ్చిన పార్టీ తెలుగుదేశం. కియా రాకముందు ఈ ప్రాంతంలో ఎకరా రూ.2 లక్షలు...ఇప్పుడు రూ.2 కోట్లు. మనం అధికారంలో కొనసాగి ఉంటే రూ.3 కోట్లయ్యేది. కియా తెచ్చి ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చాం. ఇక్కడ తయారు చేసిన 12 లక్షల కార్లు దేశవిదేశాల్లో తిరుగుతున్నాయంటే అదే టీడీపీ మార్క్.

**సీమ ద్రోహి జగన్ రెడ్డి..** ఇటీవల జగన్ రెడ్డి ఇక్కడ సిద్ధం సభ పెట్టాడు. వేలాది ఆర్టీసీ బస్సులు వాడుకున్నాడు. కానీ మనకు మాత్రం ఇవ్వలేదు. సైకో రూల్ మనం పాటించాలా? మన సభలకు ఆర్టీసీ బస్సులు ఇవ్వడంట. వీళ్ల తాత జాగీరా రాష్ట్రం.. సభకు రావాలంటే మన తమ్ముళ్లకు మోటర్ బైకులు ఉన్నాయి. వేల బైకులు...లక్షలజనం. ఎవరైనా అడ్డొస్తే తొక్కించుకుంటూ రండి..నేనున్నా...మీకు నేనున్నా అండగా. వస్తారా రాష్ట్రం కోసం. సిద్ధం సభలో జగన్ రెడ్డి ఇరిగేషన్ గురించి ఒక్క మాట మాట్లాడలేదు. నువ్వు ఓడిపోవడడానికి సిద్ధం. తెలుగుదేశం-జనసేన గెలవడానికి సిద్ధం. గెలిచేది తెలుగుదేశం-జనసేన...ఓడిపోయేది వైసీపీ. వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి సిద్ధం పేరుతో ఊరూరా కటౌట్లు పెట్టాడు. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. పెన్షన్ ఇస్తున్నానని గొప్పలు చెబుతున్నాడు. అసలు పెన్షన్ ప్రారంభించిందే ఎన్టీఆర్. రూ.200 పింఛను రూ. 2000 చేసింది నేను. నేను మళ్లీ వచ్చుంటే తొలి నెలలోనే రూ.3 వేలు చేసే వాన్ని. మేము వచ్చాక ఇంటింటికీ వెళ్లి పింఛను ఇస్తాం. నేను ఐటీ ఉద్యోగాలు ఇస్తే....జగన్ రెడ్డి పాలనలో మటన్ కొట్టులో, ఫిష్ మార్కెట్ లో, మద్యం షాపులో ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఇస్తా. ఏడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాను. మీ ఇంటి దగ్గరే కూర్చుని వర్క్ చేసుకునేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాను. ఏపీ యువతను ప్రపంచంతో అనుసంధానం చేసి బంగారు భవిష్యత్ మీకిస్తా. మేం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థ ఉంటుంది. కానీ మీరు వైసీపీకి పనిచేయొద్దు. . జిల్లాలో 14కి 14 సీట్లు గెలిపిస్తామని హామీ ఇవ్వండి. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తాం. పార్టీలో అందరికీ మంచి భవిష్యత్ ఉంటుంది. టీడీపీ, జనసేన పాలు నీళ్లులా కలసిపోవాలి. ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో చైతన్యం తేవాలి. రాష్ట్రం కోసం పనిచేయండి. మేము మీకు అండగా ఉంటాము. వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే" అని చంద్రబాబు నాయుడు అన్నారు.

# దద్దాలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం - దేవకి





కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం బెంగళూరు నగరంలో నారాయణపురం ఎస్ కేజీ కళ్యాణమండపం నందు జరిగిన బెంగళూరులో నివాసం ఉండే కనిగిరి నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమావేశం కనిగిరి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో వేలా మందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు,శ్యాబ్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో కలిసి దేవకి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దద్దాల నారాయణను కనిగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇన్చార్జిగా నిర్మించారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో దద్దాల నారాయణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా కనిగిరి నియోజకవర్గ సీటును అందజేద్దామని దేవకి పిలుపునిచ్చారు. బెంగళూరులో నివాసం ఉండే ప్రతి ఒక్కరూ దద్దాల నారాయణకు సహాయ సహకారాలు అందజేయాలని దేవకి కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారి బంధువులకు కూడా చెప్పి దద్దాల నారాయణ గెలుపుకు కృషి చేయాలని దేవకి అన్నారు. అనంతరం తూమాటి మాధవను, దద్దాల నారాయణను, దేవకిని ఘనంగా సన్మానించారు.

-రవికుమార్,9346935672

# సాలిపేట ఎస్టి కాలనీలో నివాసం ఉన్న వారందరికీ ప్యాకేజీ అమలు చేయాలి. సిఐటియు డిమాండ్




**కందుకూరు,కలంకౌంటర్ :** రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామం సాలిపేట ఎస్టి కాలనీలో నివాసం ఉన్న వారందరికీ ప్యాకేజీ అమలు చేయాలని సోమవారం నాడు స్పందన కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ జి విద్యాధరి కి సాలిపేట గిరిజనులు వినతి పత్రం అందజేశారు. కాలనీలో 102 మంది ఎస్టీ ఎస్టీ బీసీలు నివాసం ఉన్నారని ఇందులో 84 మందికి మాత్రమే ప్యాకేజీ ఇస్తామని లిస్టులో చేర్చారని, ఇంకా మిగిలిపోయిన కూడా సర్వే చేసి లిస్టులో చేర్చి ప్యాకేజ్ ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనికి సబ్ కలెక్టర్ గారు స్పందిస్తూ వెంటనే వారిని కూడా లిస్టులో చేర్చి గిరిజనులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. చనిపోయిన వారి స్థానంలో వారి బంధువులకు అవకాశం కల్పిస్తామని కూడా అన్నారు. ఇక్కడ పనులు లేక వలస వెళ్లిన గిరిజనులు పనులు మానుకొని నెల రోజుల నుండి ఇక్కడే ఉన్నారని పని చేసుకోవడానికి కూడా ఇక్కడ పని లేదని, వెంటనే మాకు రావలసిన ప్యాకేజీ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో కర్లపాలెం సర్పంచ్ చాపల రమణయ్య, చాపల మీర య్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎస్ .ఏ .గౌస్, జివిబి కుమార్, సా లి పే ట ఎస్టి కాలనీ వాసులు చేవూరి స్వామి బాపట్ల కాలేషా, చెందేటి మస్తాన్ రావు, జీవన్ బాబు రాపూరి శేషయ్య మానికల చెంచమ్మ దాసరి వెంకటేష్ పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయమునకు మొక్కల బహూకరణ



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలోని కేంద్రీ-య విద్యాలయం ప్రిన్సిపల్ అభ్యర్థన మేరకు శాఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సంగా మహేంద్ర వివిధ రకాలైన 30 పూల మొక్కలు, పండ్ల మొక్కలు,30 పూల కుండీలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మహేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులైన చలంచర్ల సుబ్బారావు పాల్గొన్నారు.



స్పందన లో వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి.

-ఏలూరు,కలంకౌంటర్ :







స్పందన కార్యక్రమం లో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వినతులు స్వీకరించారు.

-బాపట్ల,కలంకౌంటర్ :




త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విచ్చేసిన కేంద్ర బలగాలు తిరువూరు లో కవాతు చేసిన దృశ్యం. సిఐ అబ్దుల్ నబీ, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

-తిరువూరు (ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :




నల్లజర్ల మండలం కొత్తగూడెం గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత. కార్యక్రమానికి ముందుగా స్థానికంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి గ్రామంలో రామాలయ నిర్మాణం పూర్తయ్యేందుకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చిన హోం మంత్రి తానేటి వనిత. అనంతరం కొత్తగూడెం చర్చిలో దైవ ప్రార్థనలో పాల్గొన్న హోంమంత్రి తానేటి వనిత.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన హోంమంత్రి తానేటి వనిత.

-నల్లజర్ల,కలంకౌంటర్ :

# శృంగవరపుకోటలో వైసిపికి షాక్!

● ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా 150మంది టిడిపిలో చేరిక




**మంగళగిరి,కలంకౌంటర్ :** ముఖ్యమంత్రి జగన్ ఒంటెద్దు పోకడలు భరించలేక జిల్లాలకు జిల్లాలే వైసిపి పార్టీ ఖాళీ అవుతోంది. ఇక ఆ పార్టీలో ఇమడలేమంటున్న నాయకులు తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారు. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధస్థాయిల వైసిపి నాయకులు యువనేత లోకేష్ సమక్షాన సోమవారం టిడిపిలో చేరారు. 15మంది సర్పంచులు, 17మంది ఎంపిటిసిలు, 5గురు కన్వీనర్లతో సహా 150మంది పార్టీ ముఖ్యనేతలు సోమవారం భారీకాన్వాయ్ తో ఉండవల్లిలోని చంద్రబాబు వద్దకు నివాసానికి చేరుకున్నారు. వారందరికీ యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకొని రాబోయే టిడిపి గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.కోట ఎంపీపీ సంధి సోమేశ్వరరావు, ఎంపీటీసీ లాగుడు లక్ష్మి, ఎంపీటీసీ మోపాడ గౌరీశ్వరి, ఎంపీటీసీ-1 దారా గిరి, ఎంపీటీసీ-2 మజ్జి దేవి, ఎంపీటీసీ-4 వాకాడ సింహాచలం, ఎంపీటీసీ-5 మోపాడ సునీత, ఎంపీటీసీ-6 బి.ఆదిలక్ష్మి, ఎంపీటీసీ భోజంకి వెంకటలక్ష్మి, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, సర్పంచ్ లు సోలుబొంగు కనకం, రామకృష్ణ, సంతోషి కుమారి, వొబ్బిన త్రినాథమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

**అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం : లోకేష్**

గత ఎన్నికల్లో జగన్ ను ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే కోట్లాది ప్రజల ఆశలు, ఆశయాలకు గండికొడుతూ...ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనను ప్రారంభించారని యువనేత లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యాను. వారి కష్ట, సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నా. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తా. చంద్రబాబునాయుడు వస్తున్నా మీకోసం పాదయాత్రలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని 2014-19 నడుమ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. పాదయాత్ర చేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. జగన్ పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్ లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవంతోపాటు గౌరవ వేతనం పెంచుతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా. టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకే ఉద్యోగాలు కల్పిస్తాం. ఉత్తరాంధ్రకు పూర్వవైభవం తీసుకువస్తాం. టిడిపిలో పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని లోకేష్ పేర్కొన్నారు.

**ఎస్.కోటను కబ్జాలకోటగా మార్చారు : సుధారాణి**

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కబ్జాల కోటగా మార్చేశారని ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన తర్వాత సుధారాణి మాట్లాడుతూ... వైసీపీలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదు. మా సమస్యలను జగన్ రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కబ్జాల కడుబండిగా పేరు గడించారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఇక్కడకు వచ్చాం. ఇక్కడ కార్యకర్తలకు గౌరవం ఉంటుంది. రాబోయే రోజుల్లో చంద్రబాబునాయుడు విజయానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాం. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రాంతం అభివృద్ధి చెందగలదన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి పట్టం కట్టాలి.. పెడన ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రాము




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** కృత్తివెన్ను మండలం పాశ్చాపురం గ్రామంలో ఆదివారం రాత్రి పెడన నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఉప్పల రాము"ప్రజా దీవెన" కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఉప్పాల రాముకి ప్రజలు బ్రహ్మరదం పట్టారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నవరత్నాలను ప్రజలకు వివరిస్తూ మరల రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పెడన నియోజకవర్గం నుండి తనను గెలిపించాలని ఉప్పాల రాము పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మద్దతు ప్రకటిస్తూ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు సుమారు 50 కుటుంబాలు రాము సమక్షంలో వైఎస్ఆర్సిపి లో చేరారు. వారికి రాము సాదర స్వాగతం పలుకుతూ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎం.వెంకటేశ్వరరావు, ఎం. శివకృష్ణ,కే.బాలాజీ,కే. బాలయేసు,ఎం. బ్రహ్మశాస్త్రి, కే సబ్ స్టీన్, ఎస్.వీరస్వామి,టి.రాజా వంశీ, కే.జాన్ఏసు,కే.మరియదాసు, డి.దుర్గారావు,పి.కిషోర్,పి. వెంకటేష్,కే.నిరంజన్ కుమార్, కే.రాముడు, పి.నాగబాబు, బి.నాగ బాబు, పి అనంత నరేష్, బి నాగ మునీంద్ర,యం.సత్యనారాయణ, యస్.సురేష్,యస్.సుబ్బారావు ,జి.రాముడు,ఎం.సుబ్రహ్మణ్యం,యస్. వాకాలయ్య,యస్.వెంకటేశ్వరరావు, డి.దేశింగరాజు,యం జ్ఞాన ప్రకాష్ తదితరులు వున్నారు

# ఆడబిడ్డల నోట్లో మట్టి కొట్టారు : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,కలంకౌంటర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం జీవో3 తో ఆడబిడ్డల నోట్లో మట్టి కొడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఆ జీవోతో మహిళలు ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయన్నారు. గురుకుల పోస్టుల్లో కేవలం 77 మాత్రమే వచ్చాయని, 6వేల ఉద్యోగాల్లో మహిళలకు ఇచ్చింది కేవలం 70 మాత్రమే అని అన్నారు. మహిళలకు అన్యాయం చేసే జీవో3 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 3కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈనెల 8న మహిళ దినోత్సవం రోజు ధర్నా చౌక్‌లో నల్ల రిబ్బన్‌లు ధరించి ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. రోస్టర్ విధానంతో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు రాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. మోడీ పెద్దన్న అని రేవంత్ రెడ్డి సంబోధించారని, దీంతో బీజేపీ - కాంగ్రెస్ ఒక్కటే అని అర్థమవుతోందన్నారు. ఒక్క రూపాయి కేంద్ర బడ్జెట్‌లో ఇవ్వని మోడీ ఎలా పెద్దన్న అవుతాడో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.




మచిలీపట్నం క్రైస్తవుల కోసం ఏర్పాటుచేసిన బరియల్ గ్రౌండ్ స్థలం ను అన్నిక్రైస్తవ సంఘాల ప్రతినిధులకు, విశ్వాసులకు అందచేసే కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి, మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు,

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :



# యువ న్యాయవాదుల మరణం న్యాయ వ్యవస్థకు తీరనిలోటు

● కృష్ణా జిల్లా జడ్జి ఎస్ అరుణ్ సారిక

**మచిలీపట్నం లీగల్,కలంకౌంటర్ :** మచిలీపట్నం బార్ అసోసియేషన్ కి చెందిన ఇరువురు యువ న్యాయవాదులు ఆకస్మిక మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటు అని కృష్ణా జిల్లా జడ్జి అరుణ్ సారిక అన్నారు.సోమవారం కృష్ణా జిల్లా జడ్జి అరుణ సారిక మొదటి అదనపు జిల్లా అధ్యక్షుడు చిన్నంశెట్టి రాజు,10 వ అదనపు జిల్లా జడ్జి వి నరసింహమూర్తి,ఆరవ అదనపు జిల్లా జడ్జి చినబాబు మరో ఏడుగురు న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు న్యాయవాదుల సమక్షంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో సంతాప సభ నిర్వహించారు. ఇటీవల మరణించిన మట్టాలోకనాథం (46)మరియు పల్లంపాటి హర్షవర్ధన్ (28 )మరణం బాధాకరమని జిల్లా అన్నారు.చిన్న వయసులోనే పలు కేసులు వాదించి అందరి మనలను పొందిన ఇరువురు యువ న్యాయవాదుల మరణం భర్తీ చేయలేనిదని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొలుసు హరిబాబు మాట్లాడుతూ ప్రతిరోజు వారితో కలిసి మెలిసి ఉండే ఇద్దరు న్యాయవాదులు ఆకస్మికంగా మరణించడం బార్ అసోసియేషన్ సభ్యులను కలిసి వేసిందని అన్నారు. ఎంతో ఉన్నత చదువులు చదువుకున్న యువ న్యాయవాది హర్షవర్ధన్ తన తెలివితేటలుతో కచ్చితంగా న్యాయమూర్తిగా ఎంపిక అవుతాడని ఉద్దేశంతోనే ఉన్నట్లుగా తెలియజేశారు.పేదవారికి సహాయం చేసే మట్టా లోకనాథం మరణం కూడా బాధాకరం అని అన్నారు.వారి మరణం వారి కుటుంబ సభ్యులు కే కాకుండా నాయ్య వ్యవస్థ కికూడా తీరని లోటు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ న్యాయవాది శీతల ప్రసాద్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వడ్డీ జితేంద్ర, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, సీనియర్ న్యాయవాదులు శిర్విశెట్టి నాగధర్ నాథ్,అగస్త్య సత్యనారాయణ,మాదివాడ వెంకట నరసింహారావు,సమ్మెట శివ,జగతి దివంగత న్యాయవాదుల గురించి ప్రసంగించారు .అనంతరం న్యాయమూర్తులు న్యాయవాదులు రెండు నిమిషాలు మౌనం పాటించి మధ్యాహ్నం 12 గంటల వరకు కోర్టు వర్క్ ను సస్పెండ్ చేశారు

# ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో టిడిపి లో చేరికలు




**కందుకూరు,కలంకౌంటర్ :** అధికార వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి గుడిపల్లి మండలం, కంచబంధార్లపల్లి గ్రామానికి చెందిన కృష్ణ, రాజు, కోలాట శ్రీనివాసులు, లోకేష్ బాబు లు సోమవారం టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేరారు. గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు టి.ఎం బాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అధికార వైసిపికి చెందిన నేతలు పసుపు కండువా కప్పుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. టిడిపి అధినేతకు లక్ష మెజారిటీ బహుమతిగా ఇవ్వాలని ప్రతి ఒక్కరిని కోరారు. కుప్పం అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడుకు ఓటు వేసే అదృష్టం కుప్పం ప్రజలకు మాత్రమే ఉందన్నారు.

# కాపు సామాజిక వర్గానికి వైసీపీ తోడ్పాటు అభినందనీయం

● ఆత్మీయ సమావేశంలో కాపు నాయకుల ప్రశంసలు



**విజయవాడ, కలంకౌంటర్ :**కాపు సామాజిక వర్గానికి సీఎం జగనన్న, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు కాపు సామాజిక వర్గ ప్రముఖులు అభినందనలు తెలిపారు. విజయవాడ భవానీపురంలోని వైసిపి రాష్ట్ర నాయకులు, కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస కుమార్ స్వగృహంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పలువురు కాపు ప్రముఖులు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో సహృదయంతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాపు సామాజిక వర్గ కళ్యాణ మండపం కోసం భవానిపురం 42 డివిజన్లో 480 గజాల స్థలాన్ని కేటాయించడం పట్ల వారు సీఎం జగన్ కు,అలాగే విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి , కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, యలకల చలపతిరావు, మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, అత్తులూరి ఆదిలక్ష్మి , ఫ్లోర్ లీడర్లు , సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు . కాపులంతా ఐక్యంగా అభివృద్ధి చెందాలని పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సంఘటితంగా ఉండి అభివృద్ధి చెందడం అవసరమని అన్నారు. ఆత్మీయ సమావేశంలో పలువురు కాపు కార్పొరేటర్లు , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జయహో బిసి సదస్సుకు తరలిరండి



**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన జరగబోయే జయహో బిసి బహిరంగ సభకు, బీసీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, ఇతర నాయకులు పిలుపునిచ్చారు. జయహో పిసి బహిరంగసభను విజయవంతం చేసేందుకు కందుకూరులోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ బీసీ నేతలు సోమవారం సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా స్థలంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయహో బీసీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల బీసీ ల కోసం BC డిక్లరేషన్, BC లకు ప్రత్యేక రక్షణ చట్టం, ఇతర విషయాలపై ప్రకటన చేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన కృష్ణ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, బీసీ నాయకులు మహర్షి శ్రీను, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com